*పత్రికా ప్రకటన - 1*

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

*తేదిః 07.07.2014*

*అనిల్ ధీరూభాయ్ అంబాని గ్రూప్స్ ఛైర్మన్ అనిల్ అంబాని డా.ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో సోమవారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినందుకు, తెలంగాణలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు కేసిఆర్‌ను అభినందించారు. తన తండ్రి ధిరుభాయ్ అంబాని కూడా క్రింది స్థాయి నుండి కష్టపడి పైకెదిగనట్లే కేసిఆర్ కూడా అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రాన్ని సాధించారని కేసిఆర్‌ను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తామని హామినిచ్చారు. విద్యుత్, మౌళిక సదుపాయాలు, పారిశ్రామికీకరణ , మిడియా రంగాలలో తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి సంసిద్దత వ్యక్తం చేశారు. దీనికి కేసిఆర్ కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏలా తీర్చిదిద్దుకోవాలనే అంశములో సమగ్ర ప్రణాళిక తయారు చేసే పనిలో వున్నామని కేసిఆర్ చెప్పారు. తెలంగాణకు అవసరమైన నూతన పారిశ్రామిక విధానాన్ని కూడా రూపొందిస్తున్నట్లు, అది పూర్తి అయిన తరువాత మరోసారి చర్చలు జరిపి పరస్పర సహకారంతో ముందుకెళ్లే కార్యచరణను రూపొందించుకుందామన్నారు.*

*ఈ సమావేశంలో ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.*

---------------------------------------------------------------